# బలి అయిన మనిషి

రచన : శ్రీ యెలుగంధుల.

ఆది ప్రాతఃకాలము, ఉషస్సంధ్యయని అన వచ్చు. బాలభానుడు లోకాన్ని కాంతితో నింపుటానికి తయారవుతున్నాడు. గాంధీ రోడ్‌లో జనం చాలా పల్చగా ఉన్నారు. అప్పుడే కొందరు పైరు ముక్కలతో నిప్పును రాజేసి చలి కాపుకొంటున్నారు. ప్రక్కనే ఒక చిన్న హోటల్, ఆప్రక్కనే రెండు మూడు లారీలు ఉన్నాయి. వీధులన్ని ఊడ్చుటానికి ఇంకా మున్సిపాలిటీ వారు రాలేదు మంచా లనబడే వీధి గద్దెల పై కొందరు ఈలోకాన్నే మరిచి పోయినారు.

మల్లమ్మ అప్పుడే ఆ వీధిలోనికి వచ్చింది. మనిషిలో పల్లెటూరి తన మున్న అందమున్నది. గ్రామీణ అందాన్ని సింతరించుకున్న రూపమది. ప్రొద్దున్నే లేవడం, పాలుపితకడం, గేదెలను మందలోనికి తోలడం, గంపలో పాల చెంబులు పెట్టుకుని పట్టణానికి వెళ్ళడం, మళ్ళీ ఇంటికి వెళ్ళేటప్పుడు అవసరమైన పల్లిపిండి, చిల్లర సామానులు తీసుకపోవడం.

"పాలమ్మ పాలు" అనుకుంటు వెలుతున్నది ఒక ఇంటి ముందుకు వచ్చింది. ఒకతను ఆ యింటి వాకిటిలో నిలబడ్డాడు. అతను రాజేశము. ఎలక్ట్రిసిటీ ఆఫీసులో ఉద్యోగము ఆయన ఇల్లాలు పండుగకు తల్లి వారింటికి వెళ్ళినది.

"బాగున్నాయా పాలు" అన్నాడు.

"అయ్యా పాలకేం ఒక్క బొట్టునీళ్ళు కూడ కలుపలేదు"

రాజేశము ఇంటిలోనికి దారి తీసాడు. అరుగు అంచుకు గంపదించుకొని కూర్చున్నది. అతను లోపలికి వెళ్ళాడు. అసలు ఆ రాత్రి అతనికి నిద్రనే లేదు. ఆమెను చూసే సరికి మతిపో యింది. ఏదో తపన, ఏదో ఆరాటము ఇన్ని రోజుల విరహ బాధను తీర్చుకోవాలని అతని వాంఛ. యాంత్రికంగా గ్లాసు తెచ్చి ముందుకు వంగాడు.

"నీ పేరేమి"

"నా పేరు మల్లమ్మ" అంటూ గ్లాస్‌లో పోసేసరికి సగము క్రింద పోయినవి. "ఏందయ్యా కింద పోగొడితిరి, తొక్కుడు అయితయ్" అనుకుంటూ చేతితో రాయసాగింది. "నీకా కష్టము ఎందుకులే" అని చేయిపట్టి నిలబెట్టాడు. చేయి విడిపించుకో బోయింది. వదల లేదు.

"ఏందయ్యా? అంతే నోరు మూగ పడ్డది. బరాబరా లోపలికీడ్చుకు పోయినాడు. గింజుకున్నా లాభము లేకపోయినది. అతనిలోని పశువు విజృంభించి ఆమె శీలాన్ని దోచుకున్నది.

గంప నెత్తిన పెట్టుకొని బయటకు వచ్చి కొద్ది దూరము నడచి ఒక దుకాణపు గద్దెమీద కూర్చున్నది. కుమిలి కుమిలి ఏడ్చినది కన్నీరు చెంపల మీదుగా జారి పడుతున్నది. చాల




మన్నికకు, అహ్లాదానికి...

పంజు టెక్స్ వారి

* మాస్టర్ * ఫాంటెక్స్

ఫైన్ బనియన్లనే వాడండి.

ఆంధ్రా మరియు, ఒరిస్సా ఏజెంట్లు :—

దుర్గా ఏజెన్సీస్ పి. బి. నెం. 84, విశాఖపట్నం-4.

సేపు తరువాత లేచి దగ్గర ఉన్న వీధి నల్లా దగ్గర ముఖము కడుక్కొని ఇంటికి వెళ్ళినది.

* * *

"ఏమయిందే అట్లా ఉన్నావు" అన్నది అత్త.

"ఏమీ లేదు" అన్నది ముక్తసరిగా.

"పల్లసింది తేలేదేం"

"యాదికి లేదు"

రోజులు గడుస్తున్నవి. మల్లమ్మ దిన చర్యలో మార్పు లేదు. ఎప్పటిలాగే ఉన్నది. జరిగిన సంఘటన ఆమె మదిలో మెదులుతునే ఉన్నది కొద్ది కాలానికి క్రమంగా మరిచిపోసాగింది. అయినా అప్పుడప్పుడు జ్ఞాపకానికి రాక మానదు.

రాజేశము బయటికి వచ్చాడు. అటు చూచాడు. అంతే, నేల జారి పోతున్నట్లు అనిపించింది. అయోమయంలో ఉన్నాడు. మల్లమ్మను చూసినందుకు. ఆమె నిశ్చలంగా అతని ముందునుంచే వెళ్ళిపోయినది. నావలననే అయిందా! నేను ఎంత పొరపాటు చేసినాను. క్షణికోద్రేకంలో బుద్ధిహీనుడనై ఒక ఆడదాని జీవితము నాశనము చేసాను. పెండ్లి చేసికొంటే ఛ! ఒకరికి ఇల్లాలైన దానిని ఏ విధముగా పెండ్లాడాలి. పెండ్లికాకుంటె చేసికొనే వాడిని, అయినా ఒప్పుకోవాలి కదా. ఏమైనా నేను చేసిన పని మంచిది కాదు. నా పాపానికి నిష్కృతి లేదు అని అనుకుంటుండగా-

"ఏమండీ" అన్న భార్య పిలుపుతో తిరిగి చూచాడు. ఆయన కండ్లలోని నీటి ధారను ఆమె చూడక పోలేదు.

With Best Wishes from :

TIRUPUR TEXTILES PRIVATE LTD.,

Post Box No. 153 :: TIRUPUR-638 603.

IS. 834

Spinners of Super Fine Hosiery Yarn
Manufacturers of Super Fine Hosiery Fabrics
Modern Dyers & Bleachers of Hosiery Fabrics.

K. Sivasubramaniam,
Managing Director,